జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 6 | జనవరి | 2025 ◆ పేజీలు : 5



## గిరిజన మ్యూజియంను సుందరంగా తీర్చిదిద్దాలి.



2లో...



# గూడెంలో... కీచక వైద్యుడు..!?

2 లో..

- వైద్యుని రూపంలో కామాంధుడు..!
- స్కానింగ్ రూమ్ లో సీసీ కెమెరా ఏర్పాటు
- మహిళల వీడియోలను చిత్రీకరిస్తున్నాడన్న అనుమానం..?
- గమనించి ప్రశ్నించిన ఓ బాధిత మహిళ కుటుంబ సభ్యులు
- 100కు డయల్ చేసి ఫిర్యాదు చేసిన చర్యలు శూన్యం
- ప్రజాజ్యోతి స్టింగ్ ఆపరేషన్ తో బట్టబయలైన ఉదాంతం

"వైద్యో నారాయణ హరి" అన్న పదాన్ని ఆసుపత్రి లోనే సజీవ సమాధి చేస్తున్నారు నేటి తరం వైద్యులు కొందరు. ఆర్థిక లాభపేక్ష ప్రధానాస్త్రంగా కొందరు కొనసాగుతుంటే.. మరికొందరు మహిళ రోగుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నారు. సమాజానికి ఆదర్శంగా ఉండవలసిన వైద్యులే.. కామ క్రీడలతో చెలరేగిపోతూ చట్ట విరుద్ధమైన పనులతో అతిగా వ్యవహరిస్తున్నారు. ఓ కీచక వైద్యుడు కొత్తగూడెం జిల్లా కేంద్రంలో "అమృత" మైన విష వైద్యాన్ని చిమ్ముతున్నడు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ ఉదంతాన్ని ప్రజాజ్యోతి స్టింగ్ ఆపరేషన్ తో పూర్తి ఆధారాలను సేకరించింది.

◆ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



# పరశురామ దర్శనం.. పరమానంద భరితం

### రామాలయంలో కొనసాగుతున్న అధ్యయనోత్సవాలు
### నేడు నిజరూపంలో భద్రాద్రి రామయ్య

*భద్రాచలం, జనవరి 5 (ప్రజాజ్యోతి ):*

తన తండ్రి జమదగ్నిని చంపిన వేయి చేతులు గల కార్య వీర్యార్జునుని సంహరించి 21 పర్యాయాలు భూమినంతా గాలించి దుష్టులైన వారిని సంహరించుటకు అవతరించిన పరశు రామావతారంలో ఆదివారం భద్రాద్రి రామయ్య దర్శన మిచ్చారు. ఈ రూపంలో ఉన్న స్వామివారిని వీక్షించిన భక్తులు పరమానంద భరితులయ్యారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ప్రయుక్త అధ్యయనోత్సవాలు కనులపండుగగా సాగుతున్నాయి. పగల్ పత్తు ఉత్స వాల్లో భాగంగా ఆదివారం స్వామివారిని పరశు రామావతారంలో అలంకరించారు. బేడా మండపంలో కొలువుదీర్చి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత మేళతాళాలు, భక్తుల కోలాటాల నడమ ఊరేగింపు గా మిథిలా స్టేడియం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ వేదికపై

మిగతా 2 లో...

## ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన కూనంనేని



### హైద్రాబాద్ లో వరుసభేటీలతో ఎమ్మెల్యే బిజీ బిజీ
### కార్పొరేషన్, విమానాశ్రయం ఏర్పాటు నా చిరకాల వాంఛ : కూనంనేని

*కొత్తగూడెం / జనవరి 5, (ప్రజాజ్యోతి )*

కొత్తగూడెం టౌన్, పాల్వంచ పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని కొన్నిగ్రామాలను కలిపి కార్పొరేషన్గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం నుంచి ప్రకటన వెలువడటంతో అందుకు కృషిచేసిన కొత్తగుడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివ రావు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి

మిగతా 2 లో...



### ఇంట్లో ఊరి వేసుకొని ఆత్మహత్య
### పోలీసులకు పిర్యాదు చేసిన తండ్రి లక్ష్మణ్

# కళాశాల వేధింపులతో... ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య..!?

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 5, ప్రజాజ్యోతి :*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఓ కళాశాల యాజమాన్యం వేదింపుల వల్ల ఇంటర్ సెంకడర్ ఇయర్ చదువుతున్న విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీకి చెందిన విద్యార్థి రామ్ పవర్ వాళ్ళ తాతయ్య స్వామి ఇంట్లో ఊరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్న ఈ సంఘటన విద్యార్థి లోకాన్ని కలచివేసింది. ఎంతో సమర్థత, భవిష్యత్తు కలిగిన యువకుడు మరణించడంతో

మిగతా 2 లో...

# పరశురామ దర్శనం.. పరమానంద భరితం





(మొదటి పేజీ తరువాయి... )

కొలువుదీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక పూజలు, హారతి సమర్పించిన అనంతరం వైభవంగా తిరువీధి సేవ నిర్వహించారు . కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, అర్చకులు, వేదపండితులు, సిబ్బంది పాల్గొన్నారు.

### నేటి రామావతార విశిష్టత..

వైకుంఠ ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారు సోమవారం నిజరూపమైన రామావతారంలో దర్శనమివ్వనున్నారు. వ్యక్తిగత సౌఖ్యాలకన్నా ధర్మాచరణయే ఉత్తమమైనదని, అదే శాశ్వతమని భావించాడు శ్రీరాముడు. పరిపూర్ణమైన మానవుడు ఎలా ఉండాలో ఆచరించి చూపించిన ఆదర్శ పురుషుడు, మర్యాద పురుషోత్తముడు. సూర్య గ్రహ బాధలున్న వారు రామావతారాన్ని దర్శించడం వల్ల విముక్తి పొందుతారని పండితులు చెబుతున్నారు.

# గిరిజన మ్యూజియంను సుందరంగా తీర్చిదిద్దాలి.



*భద్రాచలం, జనవరి 5 (ప్రజాజ్యోతి )*

ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా గిరిజన మ్యూజియం అభివృద్ధి పనులను పూర్తిచేసి ముక్కోటి నాటికి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ అన్నారు. ఆదివారం ఐటీడీఏ ప్రాంగణంలో ట్రైబల్ మ్యూజియాన్ని ఆయన సందర్శించి మ్యూజియంలో జరుగుతున్న పనులు, వివిధ కళాఖండాలు సక్రమంగా అమర్చాలన్నారు. మ్యూజియం చుట్టూ ఉన్న వెదురుతో తయారుచేసిన దడిని మల్టీకలర్ తో అందంగా తీర్చిదిద్దాలన్నారు. పర్యాటకులు, గిరిజన మహిళలు, పురుషులు సాంప్రదాయక దుస్తులు వేసుకుని ఫోటోలు దిగడానికి ప్రత్యేకంగా మనిషి రూపంలో ప్రతిమను మ్యూజియం లోపల అమర్చాలని, లోపల ఉన్న ఖాళీ ప్రదేశంలో పర్యాటకులు గిరిజన సాంప్రదాయానికి సంబంధించి పచ్చబొట్లు, గోరింటాకులు, సరదాగా ఫోటోలు దిగడానికి ఏర్పాట్లు చేయాలని, ఖాళీగా ఉన్న గోడలపై పాతకాలపు గిరిజనులకు సంబంధించి పెయింటింగ్ బొమ్మలు వేయించాలన్నారు. మ్యూజియం అంతటా విద్యుద్దీపాలతో అలంకరించి సుందరంగా ముస్తాబు చేయాలని, ఈనెల 7 నుంచి సన్నాహక రివర్స్ ఉత్సవాలకు సంబంధించి కల్చరల్ ప్రోగ్రామ్ నడుస్తున్నందున గిరిజన సంక్షేమ పాఠశాలల బాల, బాలికలతో గిరిజనులకు కల్చర్కు సంబంధించి ఆటపాటలు ఏర్పాటు చేయాలన్నారు. అనుకున్న సమయానికి ముందుగానే మ్యూజియం ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, డీఈ హరీష్, ఏపీవో పవర్ ఏఈ మునీర్పా, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇన్చార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గూడెంలో... కీచక వైద్యుడు..!?

*భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనవరి 5, (ప్రజా జ్యోతి ):*

జిల్లా కేంద్రంలో ఓ ప్రైవేటు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహక వైద్యుడయిన "బాబు" ఏకంగా స్కానింగ్ రూమ్ లోనే సిసి కెమెరాలు ఏర్పాటు చేసి కామ "రావు"ల వికృత అశ్లీల ఆనందాన్ని పొందుతు కీచక వైద్యుడిగా పేరుగాంచుతున్నాడు. గత కొంతకాలంగా ఓ ఆసుపత్రి కేంద్రంలో గోప్యంగా సాగుతున్న ఈ వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చి ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. మహిళల పట్ల బాధ్యతాయుతంగా ఉండవలసిన వైద్యుడే బాధ్యత మరిచి ఈ రకంగా వ్యవహరించడం పట్ల పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైద్యులని ప్రత్యక్ష దైవంగా భావించే మన సంస్కృతిలో వారిపట్ల అమితమైన గౌరవాన్ని ప్రజలు కలిగి ఉంటారు. అయితే కొందరు వైద్యులు మాత్రం తమ బాధ్యతలను మరిచి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని గణేష్ టెంపుల్ – మేదర బస్తి లో ఉన్న ఓ ప్రవేట్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వాహక వైద్యుడు ఏకంగా ఆసుపత్రి స్కానింగ్ రూమ్ లో సీసీ కెమెరాను ఏర్పాటు చేశాడు. సాధారణంగా ఆసుపత్రి లోని కొన్ని పరిసరాలను మినహాయిస్తే స్కానింగ్ రూమ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధం. వైద్య పరీక్షల సమయంలో రోగి వ్యక్తిగత, వైద్య వివరాల గోప్యతా చాలా ముఖ్యం. సీసీ కెమెరాలు ఈ గోప్యతను ఉల్లంఘించకుండా ఉండాల్సి ఉంటుంది. రోగుల వ్యక్తిగత స్థాయి వివరాలు, మానసిక, శారీరక పరిస్థితులను వారి అనుమతి లేకుండా ఎవ్వరు హరించవద్దు. వీటి కోసం భారత రాజ్యాంగంలో ప్రత్యేక చట్టాలు, నిబంధనలు కూడా ఉన్నాయి. ఒకవేళ స్కానింగ్, ఇతర గోప్యత ప్రదేశాలలో సీసీ కెమెరాలు అమర్చినట్లయితే.. రోగులు, వారి కుటుంబ సభ్యులు అంగీకారాన్ని పొందడం తప్పనిసరిగా ఉంటుంది. లేకపోతే ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఉన్నాయని ఒక హెచ్చరికలేఖ, సూచనల ద్వారానైనా తెలియపరచాలి. అయితే ఇవేమీ పట్టనట్టు ఈ ఆసుపత్రి వైద్య యజమాని ఏకంగా స్కానింగ్ రూమ్ లోనే నిఘా నేత్రాలను ఏర్పాటు చేశాడు. దీనిపై ఆ ప్రాంత ఆవరణంలో ఎలాంటి హెచ్చరిక బోర్డులు సైతం నిర్వహించలేదు. గత కొన్ని రోజుల క్రిందట ఆస్పత్రిలో వైద్య పరీక్షల నిమిత్తం వచ్చిన ఓ మహిళా రోగి కుటుంబీకులు ఈ విషయాన్ని గమనించారు. దీంతో అక్కడికక్కడే ఆసుపత్రి వైద్యుని నిలదీసినట్టు తెలుస్తోంది. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదుకై 100కు డయల్ చేసినట్టు పక్కా సమాచారం. అయితే ఈ విషయంపై చర్యలు తీసుకోవాల్సిన పోలీసు వారు మాత్రం గోప్యత పాటించినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా ఆసుపత్రి వైద్యుడు మాత్రం గత కొంత కాలంగా ఈ కీచక వ్యవహారానన్నే దర్జాగా కొనసాగిస్తున్నాడు. ఇప్పటికే ఈ ఆసుపత్రి నిర్వహణపై అనేక ఫిర్యాదులు ఉన్నాయి. గతంలో నిర్లక్ష్యమైన వైద్యం చేసి రోగుల ప్రాణాలను హరించారనే అపవాదు సైతం ఈ ఆసుపత్రి సొంతం. ఈ ప్రాంతంలో ఆరు సంవత్సరాలుగా వైద్య సేవలు అందిస్తున్న సదరు వైద్యుడు గతంలోనూ అనేక వివాదాస్పద విషయాలలో కేంద్ర బిందువుగా ఉన్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. డెంగ్యూ వ్యాధితో ఈ ఆసుపత్రిలో చేరిన ఓ బాలుడు మృతికి ఇతని నిర్లక్ష్యమే కారణమని అప్పట్లో మృతుడి బంధువులు జిల్లా వైద్యశాఖ అధికారి, పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. విచారించిన సదరు అధికారిక బృందం ఆసుపత్రిని సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ కొన్ని ఒత్తిళ్ల కారణంగా తాత్కాలికంగా నిలిచిపోయినట్లు సమాచారం. ఇక్కడ ఉన్న మెడికల్ షాపులో కూడా కాలం చెల్లిన మందులు రోగులకు అందిస్తున్నట్లు రోగులు చెప్పుతున్నారు. పేషెంట్లకు అందించేఔషధాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయాన్ని కూడా కొందరు బాధితులు డ్రగ్ కంట్రోల్ అధికారికి ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించగా సదరు వైద్యుడు అడ్డుకున్నట్లు తెలుస్తోంది. పూర్తిగా నేరపూరిత ప్రవర్తనతో వైద్య వృత్తికే కళంకం తీసుకొస్తున్న సదరు వ్యక్తి నిర్వాకంపై వైద్యశాఖ అధికారులు పూర్తి స్థాయిలో దృష్టి సారించి భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. దానితోపాటు ఇప్పటికే ఏమైనా మహిళ రోగుల అశ్లీల చిత్రాలను పొందుపరిచాడేమోనని పలువురు కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ఉన్నత స్థాయి అధికారులు ఆసుపత్రి నిర్వహణపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# కళాశాల వేధింపులతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య..!?

(మొదటి పేజీ తరువాయి... )

బంధుమిత్రులు శోకసంద్రంలో మునిగారు. అయితే తన కుమారుడు లక్ష్మీదేవి పల్లి మండలం నలంద కళాశాల యాజమాన్యం వేదింపుల వల్లే ఆత్మహత్య చేసుకున్నారని, మృతుడు తల్లిదండ్రులు, బంధువులు ఆసుపత్రిలోని మార్చురి ముందు ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా మృతుడు తండ్రి శనగ రామ్ లక్ష్మణ్ విలేకరులతో మాట్లాడుతూ.. తన కుమారుడు శనగ రామ్ పవర్ సున్నితమైన మనస్తత్వం కలిగిన వాడని.. పదవ తరగతి లో త్రివేణి పాఠశాలలో పదికి పది పాయింట్ సాధించారన్నారు. ఇంటర్ లో నల్లంద కళాశాలలో చేర్పించానని ప్రథమ సంవత్సరం 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించాడ తెలిపారు. ఇంతటి టాప్ రా స్టూడెంట్ ను కూడా కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ తన కుమారుడు చదువులో మొద్దు అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడరాని, దీంతో మనస్థాపనకు గురై, నా కుమారుడు శనిగ రామ్ పవర్ ఇంట్లో ఉరి వేసుకొని చనిపోయ్యారని కన్నీటి పర్యయతమైయ్యారు. తన కుమారిడి శనిగ రామ్ పవర్ గత వారం రోజులుగా కళాశాల యాజమాన్యం వేధింపులతో మానసికంగా బాదపడుతున్నాడని అన్నారు. అనునిత్యం కళాశాల యాజమాన్యం తన కుమారుడు చదువులో మొద్దుఅన్ని హాజరు శాతం తక్కువగా ఉందని, స్టార్ బ్యాచ్ నుంచి, వేరే బ్యాచ్ వేస్తామని బెదించారని ఆరోపించారు. నా కుమారుడు స్టేట్ ర్యాంకు సాదించాడని ఎలా చదువులో మొద్దు అవుతున్నారని తండ్రి కనీటి పర్యంతమైయ్యారు. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కళాశాల ఉంటుందని.. రోజు ఉదయం 4 గంటల కుమారుడు నిద్ర లేచి, చదువుకున్న తరువాత ఆరు గంటల లోపు కళాశాలకు వెళుతారని తెలిపారు. అయితే ఈ విషయంపై పలుమార్లు నేను కళాశాల యాజమాన్యతో ఫిర్యాదు చేసిన ఫలితం లేదన్నారు. మరొకసారి ఇలాంటి ఫిర్యాదులు చేస్తే నీ కుమారుడిని స్టార్ బ్యాచ్ నుంచి వేరే బ్యాచ్ లో వేస్తామని ఎలా బెదించారని ఆరోపించారు. కళాశాల వేదింపులు తాళలేక తన కుమారుడు మృతి చెందరాని.. ఇలాంటి సంఘటనలు మరెవరికి జరగకుడదని తండ్రి బోరున విలపించారు. తన కుమారుడి శవం పట్టుకొని తండ్రి, కుటుంబ సభ్యులు ఏడుస్తున్న తీరు అందరని కంట తడి పెట్టేలాగా చేసింది. అయితే ఈవిషయం మృతుడు తండ్రి లక్ష్మణ్ పిర్యాదు మేరకు చుంచుపల్లి పోలీస్ స్టేషన్ సీఐ రాయల వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన కూనంనేని

(మొదటి పేజీ తరువాయి... )

కృతజ్ఞతలు తెలిపారు. హుటాహుటిన హైద్రాబాద్ వెళ్లిన కూనంనేని మంత్రులతో వరుసబెట్టి అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వ్రరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలుసుకొని పుష్పగుచ్ఛాన్ని అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతం అభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు వల్లే సాధ్యమని గుర్తించి ఏడాదికాలంగా ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఒప్పించి కార్పొరేషన్ సాధించడం జరిగిందని, ఇది కొత్తగూడెం నియోజకవర్గం మరింత అభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందన్నారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులకు కూనంనేని కృతజ్ఞతలు తెలిపారు.

### నియోజకవర్గంలో త్వరలో విమానాశ్రయం :

గరీబీపేట కేంద్రంగా త్వరలో విమానాశ్రయం ఏర్పాటుకు జరగబోతోందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. విమానాశ్రయం స్థలం సర్వే చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎయిర్పోర్ట్ అథారిటీకి రూ.38 లక్షలు మంజూరు చేసిందని కూనంనేని తెలిపారు. ఎయిర్పోర్ట్ ఏర్పాటుపై ప్రేత్యక దృష్టి సారించి ఆనతికాలం ఎయిర్పోర్ట్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో వెనుకడుగువేసేది లేదన్నారు. అనునిత్యం శ్రమించి ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తానని తెలిపారు.

# హంసవాహనం ట్రయల్ రన్ విజయవంతం







**భద్రాచలం, జనవరి 5 (ప్రజాజ్యోతి):** వైకుంఠ ఏకాదశి మహోత్సవాల్లో భాగంగా ఈ నెల 9న పవిత్ర గోదావరిలో శ్రీ సీతా రామచంద్ర స్వామి వారికి హంస వాహనంలో తెప్పోత్సవం నిర్వహించనుండగా ఆదివారం హంసవాహనం ట్రయల్ రన్ ను విజయవంతంగా నిర్వహించారు. తెప్పోత్సవం నిర్వహించే సమయంలో ఐదు పర్యాయాలు హంస గమనం సాగుతుంది. ఇందుకు అనువుగా పరిస్థితులు ఉన్నాయా లేదా అనేది అధికారులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదరరావు, ఆలయ ఈఓ రమాదేవి, ఆలయ ఈఈ రవీందర్, సీఐలు సంజీవరావు, నాగరాజు రెడ్డి, పంచాయతీ ఈవో శ్రీనివాస రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలతో ఐకమత్యం సాధ్యం

### జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీ ప్రారంభంలో షాబీర్ పాషా





**జూలూరుపాడు జనవరి 5 (ప్రజా జ్యోతి)** మండలకేంద్రంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా క్రీడ పోటీలను ప్రారంభించారు, క్రీడాకారుల ను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు ఐక్యమత్యానికి మానసిక ఉల్లాసానికి శారీరక దృఢత్వానికి దోహదపడతాయని, అన్నారు ప్రస్తుతం శారీరక శ్రమ లేకపోవడం సెల్ఫోన్లో వినియోగం పెరగడంతో చిన్న వయస్సులోనే వివిధ కారణాలతో యువత పెడదోవ పడుతున్నారని, చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా మంచి మార్గంలో నడిచి మంచి అలవాట్లను పెంపొందించుకొని ఆరోగ్యాన్ని మెరుక్కుపరుచుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు ప్రభుత్వాలు యువతకి మండల కేంద్రాల్లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి యువతను క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని మండల కేంద్రంలో జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్న మేనేజ్మెంట్నును అభినందించారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ గుండె పిన్ని వెంకటేశ్వర్లు యలంకి మధు, sk చాంద్ పాషా, నిర్వాహకులు రాయల సిద్ధు, కల్లోజు నరేష్ వినోద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సమస్యలపై ఎమ్మెల్యేకి వినతిపత్రం





**భద్రాచలం టౌన్, జనవరి 5(ప్రజాజ్యోతి)** బీసీ ఎదుర్కొంటున్న సమస్యలపై బిసి ఐక్య వేదిక కమిటీ నాయకులు, బీసీ కన్వీనర్ బోలిశెట్టి రంగారావు అధ్యక్షతన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వినతిపత్రం అందించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించిదని, దానిలో భాగంగా జరగబోయే స్థానిక ఎన్నికల్లో జనాభా ధమాషా ప్రతిపాదికన రిజర్వేషన్ కల్పించాలని, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని మెమోరాండం సమర్పించారు.

**చైర్మన్ ని సన్మానిచ్చిన బీసీ ఐక్యవేదిక కమిటీ**

అభయ ఆంజనేయ స్వామి ఆలయ చైర్మన్ గా నియమితులైన బీసీ సంఘం ముద్దుబిడ్డ డాక్టర్ సుదర్శన్ ని పూలమాలలు వేసి శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ కన్వీనర్ బొలిశెట్టి రంగారావు మాట్లాడుతూ బీసీ లకు ప్రాధాన్యత ఇస్తూ ఆలయ చైర్మన్ గా సుదర్శన్ ని నియమించినందుకు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి బీసీ ఐక్యవేదిక తరుపున ధన్యవాదములు తెలుపుతూ భవిష్యత్ లో పార్టీ పరమైన పదవులు నామినేటెడ్ పదవులు సంక్షేమ పథకాలు బీసీ ల అందరికి సరిఅయిన ప్రాధాన్యత ఇవ్వాలని, అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు సరిఅయిన స్థానం కల్పిస్తామని ప్రకటించినదుకు బీసీ ఐక్యవేదిక తరుపున హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ బీసీ నాయకులు కో కన్వినర్స్ తాళ్ల రవికుమార్, కడియం రామాచారి, బండారు నాగేశ్వరరావు, అనుగోజు నరసింహాచరి, మేకల మల్లుబాబు యాదవ్ కోప్పనా తి శాంతారావు, ఏకుల రామచంద్రయ్య గారు గండే పల్లి హనుమంతరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# స్కై లైన్ విలేఖరి యనమల కిషోర్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం, జనవరి 5, ప్రజా జ్యోతి** అశ్వాపురం మండలంలో విలేఖరిగా బాధ్యతలు చేపట్టి తనదైన శైలిలో సమాచారాన్ని సేకరించి ప్రజల దృష్టికి తీసుకెళ్లి ప్రజలలో అమూల్యమైన స్పందన పొందిన వ్యక్తి యనమల కిషోర్ రెడ్డి గత కొంతకాలంగా ఆరోగ్య పరిస్థితి బాగుండకపోవడంతో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విలేఖరి యనమల కిషోర్ రెడ్డి పరిస్థితి తెలుసుకొని ఆయన ఇంటికి చేరుకొని పరామర్శించి ఆయనకు మనోధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మండల అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు రమేష్ బాబు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భోగసుగా మారిన సన్న రకం ధాన్యం బోనస్

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొమ్మర్ల



**టేకులపల్లి, జనవరి 05, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సన్న రకం వరి ధాన్యాన్ని కి బోనస్ బోగస్ గా మారింది అని బిఆర్ఎస్ టేకులపల్లి మండల అధ్యక్షుడు బొమ్మెర్ల వరప్రసాద్ ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర దాటిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో చేపట్టలేదని ఆయన విమర్శించారు. క్యాబినెట్ మంత్రుల మాటలకె పరిమితమయ్యాయని ఆరోపించారు. తెలంగాణలోని ప్రతి మహిళల కు నెలకి 2500 రూపాయలు చెల్లిస్తామని హామీని మర్చిపోయారని ఆయన ఆరోపించారు. ఆసరా పింఛన్లు పెంపు జరగలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, ఉద్యమాలు చేసి ఇచ్చిన హామీలను ప్రతిపక్ష హోదాలో ప్రజలకు అందే విధంగా చేస్తామని ఆయన ఆరోపించారు.

# కోటి గోటితలంబ్రాలకు వడ్ల పూజ



**భద్రాచలం, జనవరి 5 (ప్రజాజ్యోతి ):** లక్ష్మీ బాలాజీ సేవాసమితి ఖమ్మం ఆధ్వర్యంలో భక్తబృందం ఈ ఏడాది జరగబోయే శ్రీసీతారాముల లోకకల్యాణం కోసం కోటి గోటి తలంబ్రాలను తయారుచేసేందుకు వడ్లను ఆలయ ఈవో రమాదేవి ఆధ్వర్యంలో పూజలు చేయించడం జరిగింది. సేవాసమితి చైర్మన్ వడ్డే లక్ష్మి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ గోటి తలంబ్రాలు తయారుచేసి ఆలయానికి ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని, సేవాసమితి సభ్యులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని తెలుగు రాష్ట్రాల్లో ఉన్న భక్తులకు వడ్లు ఇచ్చి గోటి తలంబ్రాలు తయారుచేసి తిరిగి గోటి తలంబ్రాలను ఆలయ అధికారులకు అందించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అందులో భాగంగా ఆలయానికి గోటి తలంబ్రాల వడ్లను క్వింటాకు పైగా తీసుకువచ్చి వడ్ల పూజ చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి కమిటీ సభ్యులు ఎం.వెంకటరమణ, వి.పూర్ణచంద్రశేఖర్, ఎస్.వెంకటేశ్వర్లు, ఎన్.తులసి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

# నేడు ఐటీడీఏలో గిరిజన దర్బార్



**భద్రాచలం, జనవరి 5 (ప్రజాజ్యోతి ):**
భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం గిరిజన దర్బార్ నిర్వహిస్తున్నట్లు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదివారం తెలిపారు. ఈ గిరిజన దర్బార్ 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో జరుగుతుందని, అన్నిశాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని తెలిపారు. గిరిజనులు వారి సమస్యలకు సంబంధించి అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదులు అందజేయాలని తెలిపారు.

# శుభాకార్యాలలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా



**దమ్మపేట, జనవరి05(ప్రజాజ్యోతి );**
బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆదివారం మండల పరిధిలో జరిగిన పలు శుభకార్యాలలో ,సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో కలసి పాల్గొన్నారు. ఈ క్రమంలో అశ్వారావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, ప్రజాజ్యోతి పత్రిక నియోజకవర్గ ఇంచార్జ్ తిరుమలశెట్టి అప్పారావు సోదరుడు,మండల కేంద్ర వాసి గవర రాము కుమార్తె ఓణీల వేడుకలలో పాల్గొన్న ఆయన అనంతరం మండల పరిధిలోని లచ్చాపురం గ్రామాని చెందిన బీఆర్ఎస్ నాయకులు తగరం వెంకటేశ్వరరావు సోదరుడి మనవరాలి నూతన వస్త్ర అలంకరణ వేడుకలలో పాల్గొని చిన్నారులకు తన ఆశీస్సులను అందజేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్,మండల బీఆర్ఎస్ నాయకులు అంకత ఉమామహేశ్వరరావు,మైనార్టీ నాయకులు అబ్దుల్ జిన్నా,ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూపా రాంబాబు తధితరులు పాల్గొన్నారు.

# కమ్మ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీలు



**పాల్వంచ,జనవరి 05(ప్రజా జ్యోతి ):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ సమీపంలో గల కమ్మ సేవా సంఘం వారి స్థలంలో ఆదివారం మహిళలకు ముత్యాల ముగ్గుల పోటీని ఘనంగా నిర్వహించారు,ఈ పోటీలకు సుమారు 150మంది మహిళలు తరలివచ్చారు,పోటీల్లో స్థానిక పాతపాల్వంచకు చెందిన శ్రావణి మొదటి బహుమతిగా రూ 3116, స్థానిక కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన బండి సరస్వతి 2216, ఏ సౌజన్య తృతీయ బహుమతి 1516, ఐదుగురికి 500 చొప్పున కన్సోలేషన్ బహుమతులను కమిటీ వారు అందజే శారు,మొదటి బహుమతిని వికాస తరంగిణి అధ్యక్షురాలు రోజా రమణి,ద్వితీయబహుమతిని ఇంటూరి వెంకటేశ్వరరావు,డాక్టర్ ప్రమీలాదేవి తృతీయ బహుమతిని బి వనలత అందజేశారు,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కమ్మ సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వర్లు,డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు,తలశిల భరత్ కృష్ణ, న్యాయవాది కిలారు పురుషోత్తం, కట్ల శ్రీనివాసులు,పొందూరి నరసింహారావు, మెల్ టెక్ శ్రీనివాస రావు,పి అభినవ్ తో పాటు పలువురు పాల్గొన్నారు,ఈ సందర్భంగా భోగి మంటలు,హరిదాసు కీర్తనలు,కోడిపందాలు,బసవన్నలకు పూజలు నిర్వహించారు,పొంగళ్ళు తయారుచేసి అమ్మ పంపిణీ చేశారు.

# మండలంలో జారే సుడిగాలి పర్యటన

## పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాలలో పాలుపంచుకున్న ఎమ్మెల్యే





**దమ్మపేట,జపవరి05 (ప్రజాజ్యోతి );**
అశ్వారావుపేట నియోజకవర్గ శాసన సభ్యులు జారే ఆదినారాయణ ఆదివారం దమ్మపేట మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ క్రమంలో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిగ్ టీవీ ఛానల్ ఆధ్వర్యంలో ,సత్తుపల్లి ఎల్వీఆర్ ఆసుపత్రి యాజమాన్య సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఆయన స్థానిక గిరిజన బాలుర వసతిగృహాన్ని సందర్శించి అక్కడి వసతుల పై ఆరాతీశారు.ఈ క్రమంలో బంజారా కాలనిలో అశ్వారావుపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు,ప్రజాజ్యోతి పత్రిక నియోజకవర్గ ఇంచార్జ్ తిరుమల శెట్టి అప్పారావు సహోదరుడైన గవర రాము కుమార్తె నూతన వస్త్ర అలంకరణ, మండల పరిధిలోని పెనుబల్లి వారి గృహంలో జరిగిన పుట్టినరోజు వేడుకలలో పాలుపంచుకొని చిన్నారులను ఆశీర్వదించారు.అనంతరం బాలరాజు గూడెం గ్రామంలో జరిగిన కొమరం శ్రీను దశ,దిన కార్యక్రమంలో పాల్గొని శ్రీను చిత్రపటానికి పూలమాలలు వేసి జారే ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ వాసం రాణీ శ్రీనివాస్, నియోజకవర్గ బూత్ కమీటీ ఇంచార్జ కక్కిరాల రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిన్నంశెట్టి యుగంధర్,పగడాల రాంబాబు, కేవీ సత్యనారాయణ, చామర్తి గోపీ శాస్రీ,చిన్నంశెట్టి చిట్టిబాబు,ఆంగోతు బాలాజీ, బిగ్ టీవీ రిపోర్టర్ కొండపర్వ వినోద్ తధితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడి



**బూర్గంపహాడ్,జనవరి 05(ప్రజా జ్యోతి ):**
పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసి పేకాట ఆడుతున్న ఆరుగురుని అరెస్టు చేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం చెరువు సింగారం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో ఆదివారం చోటు చేసుకుంది. బూర్గంపాడు ఎస్ ఐ రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం..పేకాట ఆడుతున్న సమాచారంతో స్టేషన్ సిబ్బంది,టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి దాడి చేశామన్నారు. నిందితుల నుంచి రూ.18,050 నగదు,మూడు బైకులు, 6 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత పేకాట, క్రికెట్ బెట్టింగ్, ఆన్లైన్ గేమ్ ఆడుతూ..యువత భవిష్యత్తు జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. పేకాటలో ఆర్థికంగా నష్టపోతారని తెలిపారు. మండలంలోని గ్రామాలలో బెట్టింగ్,పేకాటలకు పాల్పడితే.. వారి సమాచారం పోలీసులకు ఇవ్వాలని,సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు.

# స్టీల్ ప్లేట్, బాటిల్స్ వితరణ

## నో ప్లాస్టిక్ ఇన్ అవర్ డైలీ లైఫ్‌లో భాగంగా



**జూలూరుపాడు, జనవరి 5 (ప్రజా జ్యోతి )**
మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ స్కూల్ రేగళ్లతండా లో SGT గా పని చేయుచున్న శ్రీమతి స్వరూపరాణి గారు, పాపకొల్లు కాంప్లెక్స్ కి తెలుగు RP, "స్కావుట్స్ అండ్ గైడ్స్ " ట్రైనర్, గా యాక్టీవ్ టీచర్ గా విద్యాకార్యక్రమాలలో పాల్గొంటారు "నొప్లాస్టిక్ ఇన్ అవర్ డైలీ లైఫ్ "అనే కాన్సెప్ట్ లో భాగంగా తాను ఆచరిస్తూ ఇతరులకు తెలియపర్చూతు కాన్సెప్ట్ ను ప్రమోట్ చెయ్యాలనే తపన తో కీర్తి శేషులైన వారి అమ్మ గారి జ్ఞాపకార్థం ZPHS కాంప్లెక్స్ ఉపాధ్యాయులకు ఉపయోగ పడేవిధంగా ప్రతి TC సమావేశాలలో స్టీల్ ప్లేట్ లోనే భోజనం చెయ్యాలి, స్టీల్ వాటర్ బాటిల్ లోనే నీరు తాగాలని లక్ష్యంగా 40స్టీల్ ప్లేట్స్, 6స్టీల్ బాటిల్స్ ఆదివారం జరిగిన TC సమావేశంలో కాంప్లెక్స్ HM మరియు కాంప్లెక్స్ సెక్రటరి పెంటయ్య కి అందచేయడం జరిగింది. పాపకొల్లు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయుల టీచర్ స్వరూపాకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు నో ప్లాస్టిక్ ఇన్ అవర్ డైలీ లైఫ్ అనే కాన్సెప్ట్ను ఇన్స్పిరేషన్ గా తీసుకొని సాధ్యమైనంతవరకు నిత్యజీవితంలో ప్లాస్టిక్ను ఉపయోగించకుండా చూడాలని మనము ఆశిద్దాం.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ పరిష్కరించకపోతే స్వయంగా రంగంలోకి దిగుతా

## సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్



**కొత్తగూడెం / జనవరి 5, (ప్రజాజ్యోతి ):**
సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ తక్షణమే పే స్కేల్ అమలు చేయాలని, మరణించిన కుటుంబాలకు 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ప్రభుత్వ ఉద్యోగాల్లో వెయిటేజ్ కల్పించాలని, పి టి ఏ లకు 12 నెలల వేతనం అందించాలని, రియల్ విధానాన్ని పూర్తిగా ఎత్తేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ఈ సమ్మె చాలా న్యాయమైనదని సంజీవ నాయక్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మీరు అధికారంలోకి రాకముందు స్వయంగా మీరే వీరి సమ్మె శిబిరం వద్దకు విచ్చేసి ఇచ్చినటువంటి హామీని మర్చిపోతే మరి మీ స్థాయి వ్యక్తులు మర్చిపోతే ఇంకా కింది స్థాయి వాళ్ళు మాట తప్పడంలో తప్పేముందని ఈ సమాజానికి మీరు ఎలాంటి సూచనలు చేయదలుచుకున్నారని సందర్భంగా ప్రశ్నించారు. కేవలం ఓట్లు దండుకోవడమే పనిగా పెట్టుకుని ప్రజల వద్దకు వెళ్లి లేనిపోని అబద్ధాలు చెప్పి ఆశలు కల్పించి అధికారంలోకి రావడమే పనిగా పెట్టుకోకూడదని అధికారంలో వచ్చిన తర్వాత వారి న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత కూడా మీ పైన ఉందని గుర్తించాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సంజీవ నాయక్ ప్రత్యక్షంగా రంగంలోకి దిగుతాడని ఉద్యోగుల సమస్యలు సాధించేవరకు వెనక్కి తిరగని ఈ సందర్భంగా ఉద్యోగులకు హామీ ఇచ్చారు. సమగ్ర శిక్ష విద్యకు ఇప్పటికే అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు నిత్యాయని అయినప్పటికీ కొన్ని ఉపాధ్యాయ సంఘాల నుండి ఉపాధ్యాయులను పనులకు పంపడం ఏమాత్రం సమంజసం కాదని రేపు మీకు ఈ సమస్యలు వస్తే ఈ ఉద్యోగులే ఆదుకుంటారని గుర్తు చేశారు. ఉపాధ్యాయ లోకం మొత్తానికి సమగ్ర శిక్షలో పని చేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందుతున్నాయని ముందు అది గుర్తు ఎరగాలని సూచించారు.

# లాకావత్ లక్ష్మికు పలువురు ఘనంగా నివాళులు

### నివాళులర్పించిన వివిధ రాజకీయ నాయకులు

**జూలూరుపాడు, జనవరి 5 (ప్రజా జ్యోతి )**





జూలూరుపాడు మండల పరిధిలోని మచిన పేటతండా కు చెందిన భద్రాద్రి కొత్తగూడెంజిల్లాబి.ఆర్.ఎస్పార్టీఅధికార ప్రతినిధి లాకావత్ గిరిబాబు కు మాతృవియోగం జరిగిన విషయం విధితమేలాకావతులక్షి దశదినకార్యక్రమం ఆదివారం స్వగ్రామం మాచినాపేటలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి పలువురు రాజకీయ నాయకులు హాజరై నివాళులర్పించిన వారిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు రేగాకాంతారావు ,ఎమ్మెల్సీ తాతా మధు, కొండబాల కోటేశ్వరరావు, సత్తుపల్లి మాజీ మెమ్మెల్యే చంద్రవెంకట వీరయ్య. వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్ కాంగ్రెస్ నాయకులు పొట్ల నాగేశ్వరరావు. తెలంగాణ రైతు సమన్వయ కమిటీ సభ్యులు రాం రెడ్డి గోపాల్ రెడ్డి. ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులులేళ్ల వెంకటరెడ్డి కాంగ్రెస్ నాయకురాలు విజయ భాయి,సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా సిపిఎం నాయకులు వీరభద్రం.ఐ.టీ. కమిషనర్ జీవన్ లాల్ ,ఎల్లంకి సత్యానారాయణ. దుద్దుకూరు మధుసూదన్ రావు పలువురు జడ్పిటిసిలు. ఎంపీటీసీలు సర్పంచులు అభిమానులు పాల్గొని లక్ష్మి చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# జయశంకర్ గ్రౌండ్ లో జరుగుతున్న పనులను పరిశీలించిన రజాక్

**కొత్తగూడెం సింగరేణి / జనవరి 5, (ప్రజాజ్యోతి ):**



రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్ ను వర్కర్స్ , స్పోర్ట్స్ మెన్ అభ్యర్థన మేరకు ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ గ్రౌండ్ లో జరుగుతున్నపనులను పరిశీలించారు. ఏదైతే గ్రాస్ ఏర్పాటు చేస్తున్నారో అది ఫుల్ ఫీల్ కాకపోవడం వల్ల స్పోర్ట్స్ మెన్ లకు ఇబ్బంది అవుతున్నదని, గ్రాస్ ఏర్పాటు చేయడం ఎంతో సంతోష కరమైనదిగా భావిస్తూ, 11 ఏరియాలలో ఎక్కడ లేని విధంగా కొత్తగూడెం ఏరియా లో ఫ్లడ్ లైట్స్, గ్రాస్ ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప విషయమని భావిస్తూ, గ్రౌండ్ లో జరుగుతున్న పనులను త్వరగా పూర్తి చేయకపోవడం వల్ల వాకర్స్ కు ఇబ్బంది అవుతుందని అన్నారు. గతంలో రిప్రజెంటేషన్ చేసిన విధంగా ఏదైతే క్రికెట్ గ్రాస్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్నారో అదేవిధంగా అథ్లెటిక్స్ కోసం రన్నింగ్ ట్రాక్, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని, ఇప్పుడు జరుగుతున్న గ్రాస్ పనులతో పాటు వాకింగ్ రన్నింగ్ ట్రాక్లు కూడా ఏర్పాటు చేయాలని గ్రౌండ్లో స్టేజ్ ఒకటి ఏర్పాటు చేయాలని, అలాగే ఎస్& పి.సి, నుండి సెక్యూరిటీ గార్డ్ ను ఏర్పాటు చేయాలని రజాక్ ను కోరారు. రజాక్ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ను కలిసి పైన పేర్కొన్న సదుపాయాలను వారికి కల్పిస్తానని పేర్కొన్నారు. ఉద్యోగులు, వాకర్స్, అథ్లెటిక్స్, తదితరులు పాల్గొన్నారు.

# కథా కవితా కార్యశాల పోటీలలో ప్రతిభ కనబరిచిన శ్రీ రాగా స్కూల్ విద్యార్థులు

**కొత్తగూడెం / జనవరి 5, (ప్రజాజ్యోతి ):**



స్థానిక కొత్తగూడెం లోని కొత్తగూడెం క్లబ్ లో శుక్ర, శని వారాల్లో "బాలోత్సవ్ చిల్డ్రెన్ కల్చరల్ సొసైటీ" వారి ఆధ్వర్యం లో నిర్వహించిన రెండు రోజుల "కథా కవితా కార్యశాల" పోటీల లో కొత్తగూడెం లో మేదరబస్తి లోని శ్రీ రాగా స్కూల్ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు.ఈ రెండు రోజుల్లో విద్యార్థులకు ఈ పోటీలకు సంబంధించి కవితలు అంటే ఏమిటి, కవితలు ఎలా రాయాలి అనే విషయాలపై రాష్ట్రం లోని ప్రముఖ కవులను ఆహ్వానించి వారి ద్వారా సాహిత్యం పట్ల విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. శ్రీ రాగా స్కూల్ విద్యార్థులు: 10వ తరగతి విద్యార్థులు వినయ్ కుమార్, రక్షిత, 9వ తరగతి విద్యార్థులు రిషిత్ రాణా, హేమంత్ ,8 వ తరగతి విద్యార్థులు కార్తీక్, రేశ్వంత్ – 8th అనే విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. వీరిలో వినయ్ 10 వ తరగతి విధ్యార్థి చెప్పిన కవిత కు బెస్ట్ ప్రైజ్ గా సెలెక్ట్ అయింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాధికారి, డాక్టర్ రమేష్ బాబు చేతులమీదుగా ఈ బెస్ట్ ప్రైజ్ అందుకున్నారు. ఆదివారం ఉదయం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన సభలో ఈ విద్యార్థులను కరస్పాండెంట్ మల్లారపు.వర ప్రసాద్, డైరెక్టర్ మల్లారపు.కవిత, ఉపాధ్యాయులు: సర్వేశ్వర రావు, రాంబాబు, సంధ్య, కౌసర్, కీర్తి, అనూష, రాంసింగ్, నాగమణి, హసీనా, గాయత్రి, రేష్మ, నౌషిన్, శోభ, జ్యోతి, ధనలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొని బహుమతి గెలిచిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు

### కార్పొరేషన్ ఏర్పాటుపై వెల్లువెత్తిన ఆనందం

### కార్పొరేషన్ కల సాకారం చేసుకున్న నేత 'కూనంనేని'

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం / జనవరి 5 (ప్రజాజ్యోతి ):**

కొత్తగూడెం, పాల్వంచ జంట పట్టణాలు, సుజాతనగర్ మండలంలోని ఏడు గ్రామాలను కలుపుతూ రాష్ట్ర ప్రభుతం కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై కొత్తగూడెం నియోజకవర్గ ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలకు జిల్లా కేంద్రంగా ఉన్న కొత్తగూడెం కార్పొరేషనుగా మార్పు చెందుతుండటంతో నగరాలకు ధీటుగా అన్నిరంగాల్లో అభివృద్ధి చెంది అవకాశాలు మెరుగుపడే అవకాశాలు ఏర్పడనున్నాయి. కార్పొరేషన్ ఏర్పాటుపై పట్టుబట్టి సాధించిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావుకు అన్ని వర్గాల ప్రజల నుంచి అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. కార్పొరేషన్ ప్రకటన వెలువడటంతో సిపిఐ ఆధ్వర్యంలో ఆదివారం సంబరాలు జరిపారు. బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు, స్వీట్లు పంచి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ కార్పొరేషన్ ఏర్పాటు ఎమ్మెల్యే కూనంనేని కల అని, కార్పొరేషన్ ఏర్పాటుపై ద్రుష్టిసారించిన కూనంనేని ఏడాది కాలంగా ప్రభుత్వ పెద్దలతో జరిపిన చర్చలు, సంప్రధింపులు ఫలితాన్నిచ్చాయని అన్నారు. కార్పొరేషన్ ఏర్పాటైవల్ల జంటపట్టణాలు, సుజాతనగర్ మైదాన ప్రాంత గ్రామాలతో పాటు పరిసర పాఠాలు సమగ్రంగా అభివృద్ధి సాధిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, ఎస్ కె ఫహీమ్, మాచర్ల శ్రీనివాస్, పొలమూరి శ్రీను, దుర్గ, ధర్మరాజు, సత్యనారాయణాచారి, రామమూర్తి, యాకుబ్, బండి రమేష్, ఖయూమ్, లక్ష్మి , అజయ్, యాంంద్ర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# రాజమల్లు సేవలు అభినందనీయం : ఎస్.జె.కె. అహ్మద్



**పాల్వంచ రూరల్, జనవరి 05 (ప్రజాజ్యోతి ):**

సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు సేవలు అభినందనీయమని నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ అన్నారు. ఆదివారం కొత్తగూడెంలో న్యాయవాది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఎస్ఆర్టిసి మాజీ లీగల్ అడ్వైజర్ రాజమల్లు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ పట్టణానికి చెందిన నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో రాజమల్లును ఘనంగా సన్మానించి, కేక్ కటింగ్ చేశారు. అనంతరం ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ..1998వసంవత్సరంలో కొత్తగూడెం కోర్టులో ప్రాక్టీస్ ప్రారంభించిన మెండు రాజమల్లు నాటి నుండి నేటి వరకు తనదైన శైలిలో కేసులు వాదిస్తూ పలువురి మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. న్యాయవాదిగా తాను కేవలం వాదించడం వరకు పరిమితం కాకుండా, జిల్లాలోని పలు స్వచ్ఛంద సేవా సంఘాలకు లీగల్ అడ్వైజర్ గా తన సేవలను అందిస్తూ సామాజిక సేవలలో ముందుంటున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో రాజమల్లు తన న్యాయ సేవలు, సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, న్యూలైఫ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ సాలి భాస్కర్, నేతాజీ యువజన సంఘం సభ్యులు సయ్యద్ అక్బర్, ఏవి రాఘవ, జిల్లేపల్లి స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు

**దమ్మపేట, జనవరి05(ప్రజాజ్యోతి );**



అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు తాటి ప్రదీప్ చంద్ర జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ క్రమంలో మెచ్చా నాగేశ్వరరావు అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాసమస్యలపై తక్షణమే స్పందించే గుణం ఉన్న ప్రదీప్ చంద్ర భవిష్యత్ లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు కోరారు.

# ఎమ్మెల్యే కూనంనేని చిత్రపటానికి పాలాభిషేకం చేసిన సిపి ఐ నాయకులు



**కొత్తగూడెం /జనవరి 5, (ప్రజాజ్యోతి ):**

భద్రాద్రి జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి ఎస్.కె .సాబీర్ పాషా ఆదేశాల మేరకు 22వ వార్డు యాకూబ్ పాషా ఆధ్వర్యంలో ఆదివారం కొత్తగూడెం మున్సిపాలిటీనీ కార్పొరేషన్ చేయించినందుకు శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఎండి యాకూబ్ , వార్డు సెక్రటరీ ఎండి ఇర్ఫాన్ అలీ, వార్డ్ మహిళా సంఘ నెంబర్ షమీం, అజ్జు ,అక్రమ్ పాషా అబ్దుల్ సలాం, మురాద్ భాయ్. జహీర్, సబుధర్ భాయ్, మహబూబ్, అంతరపు కృష్ణ, మహిళా కార్యకర్తలు వార్డు పెద్దలు పాల్గొన్నారు.